పెగడపల్లి: వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

మెట్‌పల్లి రూరల్: బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో..

అ'పూర్వ' సమ్మేళనం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 4: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వెల్లుల్ల శివారులోని ఓ గార్డెన్‌లో నిర్వహించారు. విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సహపంక్తి భోజనం చేశారు.

పెగడపల్లి, ఆగస్టు 4: మండల కేంద్రంలోని రామకృష్ణ విద్యాలయం 2007-08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక వైష్ణవి పాఠశాలలో నిర్వహించారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతిరావు, కరస్పాండెంట్ వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు ప్రశాంత్‌రావు, నేదరి రాములు, శ్రీనివాస్, సుధాకర్, లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులు రమేశ్, మహేందర్, కుమార్, రాజు, సంజీవ్, జ్యోతి, సవిత పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జగిత్యాల, ఆగస్టు 4: జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో ఆదివారం ఆయన జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 247 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 57 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, ఆగస్టు 4: పట్టణంలోని గోవిందపల్లికి చెందిన విరుగొండ రాజశేఖర్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, తదితరులున్నారు.

కొనసాగుతున్న జర్నలిస్టుల దీక్ష

జగిత్యాల, ఆగస్టు 4: ఏరు దాటాక తెప్ప తగలేసే ధోరణిని నాయకులు వీడనాడాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మోరపల్లి ప్రదీప్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన దీక్ష ఆదివారం కొనసాగింది. దీక్షకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముదుగంటి రవీందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, దివ్యాంగుల సంఘం బాధ్యులు లంకదాసరి శ్రీనివాస్, అజ్గర్‌అలీ, ముస్లిం కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ బారి, ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహీద్, జగిత్యాల క్లబ్ మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షుడు టీవీ సత్యం, అధ్యక్షుడు వెంకటరమణ సంఘీభావం ప్రకటించారు. అంతకు ముందు రాయికల్ మండల పాత్రికేయులు దీక్షను ప్రారంభించి, సంఘీభావం తెలుపగా, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి దీక్షను విరమింపజేశారు. ఆయన వెంట నాయకులు ఏసీఎస్ రాజు, లింగంపేట శ్రీనివాస్, బిట్టు, సంతోష్ తదితరులున్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు టీవీ సూర్యం, మహేశ్‌కుమార్, సంపూర్ణా చారి, రాజేందర్ రెడ్డి, గోపాలాచారి, అంజయ్య, మల్లారెడ్డి, మధు, సందీప్ రావు, ఆదిల్, వేణుగోపాల్, శ్రీధర్ రావు, లక్ష్మారెడ్డి, నారాయణ రెడ్డి, అన్వర్, వంశీ, లక్ష్మణ్, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మోడీ, మంద కృష్ణ మాదిగ చిత్రపటాలున్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మోచి సంఘం సభ్యులు

ఎస్సీ వర్గీకరణపై సంబురాలు

మెట్‌పల్లి, ఆగస్టు 4: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో మెట్‌పల్లి పట్టణంలో మోచి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు నిర్వహించారు. ప్రధాని మోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొండ్లెపు దశరథం, పెంటయ్య, సాయిలు, బైరి మచ్చేందర్, శ్రీనివాస్, గంగాధర్, గోపి, మధుసాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ఎమ్మెల్సీని కలిసిన ఎస్టీయూ నాయకులు

జగిత్యాల, ఆగస్టు 4: జిల్లా కేంద్రంలోని నివాసంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఆదివారం ఎస్టీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సజావుగా పూర్తి చేసినందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ఉన్నారు.

మత్స్యకారులకు నగదు పంపిణీ చేయాలి

జగిత్యాల, ఆగస్టు 4 : రాష్ట్రంలోని మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు వాటి విలువ ఆధారంగా నగదు రూపకంగా పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు వృత్తిపరంగా ప్రోత్సాహకానికి మత్స్య పారిశ్రామిక సొసైటీ పరిధిలో ఉన్న రాష్ట్రంలోని చెరువులు, కుంటల విస్తీర్ణతను పరిగణనలోకి తీసుకొని విత్తనానికి సంబంధించిన చేప పిల్లలను పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేయనున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన లేఖ రాశారు. పంపిణీకి సంబంధించి చేప పిల్లలను సమకూర్చేందుకు గత నెలలో టెండర్లను పిలువగా, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా కుమ్మక్కై పంపిణీ నిబంధనలు సడలించే విధంగా ఎవరూ పాల్గొనకుండా వాయిదా వేశారని తెలిపారు. పంపిణీ చేసే చేప పిల్లల నాణ్యత, సైజ్ సంఖ్య లెక్కకు సంబంధించి నిబంధనలు పాటించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. చేప పిల్లల పంపిణీకి బదులు వాటి విలువకు అనుగుణంగా, చెరువు విస్తీర్ణతను పరిగణనలోకి తీసుకొని, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు నగదు రూపకంగా గ్రాంటు విడుదల చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతి

ధర్మపురి, ఆగస్టు 4: ధర్మపురిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆదివారం స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ శంకర్, బైరి హరికిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. జగిత్యాల జిల్లా విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని తన మాతృ సంస్థ అయిన డైట్ (కరీంనగర్)కు బదిలీ చేయడానికి సిఫారసు చేయాలని వినతి పత్రం అందజేశారు.

వర్షానికి కూలిన ఇల్లు

కథలాపూర్, ఆగస్టు 4: కథలాపూర్ మండలం అంబారిపేటలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన తోకల నర్సవ్వ ఇల్లు కూలినట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. నర్సవ్వకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బురదమయంగా రంగపేట రోడ్డు

రంగపేటలో బురద మయంగా మారిన రోడ్డు

సారంగాపూర్ మండలం రంగపేటలో బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా బురద మయంగా మారడంతో గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు. -సారంగాపూర్, ఆగస్టు 4

సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్

బోధనలో అగ్రగామి సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్

ధర్మారం, ఆగస్టు 4: మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ ఉత్తమ బోధన, తల్లిదండ్రుల మన్ననలతో అగ్రగామిగా నిలుస్తున్నది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు ఉన్నతమైన విలువలను పెంపొందించాలనే లక్ష్యంతో 2003-04లో జైన సురేశ్‌కుమార్-రమాదేవి దంపతులు ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను స్థాపించారు. 100 మందితో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం పెద్ద సంఖ్యలో విద్యార్థులతో విలసిల్లుతున్నది. జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తున్నది. దినదినాభివృద్ధి చెందుతూ సొంత భవనంలో విద్యా బోధన చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్లాపూర్, ఆగస్టు 4: ముత్యంపేట గ్రామానికి చెందిన రాధ బాబుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 40 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, ఆదివారం కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి లబ్ధిదారుకు చెక్కు అందజేశారు. అలాగే, గ్రామంలోని అంబేద్కర్ మాదిగ, మాల సంఘాలకు కలిపి రూ. 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు నరేశ్, అశోక్, బుచ్చిరెడ్డి, రాజేశ్, శంకర్, గంగాధర్, చిరంజీవి, నాగయ్య, లక్ష్మణ్, ముత్తన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సారంగాపూర్, ఆగస్టు 4: బీర్‌పూర్ శివారులోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆదివారం ఈవో సంకటాల శ్రీనివాస్ పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఆల్వాల శ్రీనివాస్, ఒద్ది పర్తి పెద్ద సంతోష్‌కుమార్, మధుకుమార్, చిన్న సంతోష్ కుమార్, రాజయ్య, వెంకటేశ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నూతన కార్యవర్గం

మారుతీనగర్: సభ్యుడికి నియామక పత్రం ఇస్తున్న సంఘం సభ్యులు

మారుతీనగర్, ఆగస్టు 4: పట్టణంలోని 7వ వార్డులో పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం గౌరవాధ్యక్షుడు అందె గంగాధర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుంటుక మురళి, ఉపాధ్యక్షుడిగా పిన్నంశెట్టి గంగాధర్, కోశాధికారిగా నడికట్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ద్యావనపల్లి ప్రసాద్, కార్యదర్శిగా గుంటుక రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు శ్రీనివాస్, జోగ సత్యరాజ్, బాస శ్రీహరి, చింతకింది రాజు, అవదూత గణేశ్, గోలి దామోదర్ ఎన్నికయ్యారు.

ఐక్య సంఘం అధ్యక్షుడిగా రాజేశం

ఎన్నికైన ఐక్య సంఘం సభ్యులు

కొడిమ్యాల, ఆగస్టు 4: కొడిమ్యాల ఐక్య సంఘం ఎన్నికలు ఆదివారం స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఐక్య సంఘం అధ్యక్షుడిగా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అంకం రాజేశం, గౌరవాధ్యక్షుడిగా కంచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మాంకాళి స్వామి, సంయుక్త కార్యదర్శిగా దీకొండ చంద్రశేఖర్, కోశాధికారిగా కాల్వ నరేశ్, ఉపాధ్యక్షులుగా కొత్తూరి స్వామి, బండి మురళీమోహన్, జమాల్పూరి శ్రీనివాస్, బల్ల పోచమల్లు, గుర్రం రవి, ప్రధాన సలహాదారులుగా విలాసాగరం కుంటయ్య, పాలకుర్తి శ్రీను, సుల్తాన్, సలావొద్దీన్, పొన్నం లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా నాంపెల్లి మల్లేశం, అంకం జనార్దన్, బండి లక్ష్మీరాజం, బొమ్మ సురేశ్, వొడ్నాల రాజు, ఇనుగంటి సత్యానందం, కంచర్ల రాములు వ్యవహరించారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడిగా సురేశ్

కథలాపూర్, ఆగస్టు 4: కథలాపూర్ మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా బొమ్మెన గ్రామానికి చెందిన గుండేటి సురేశ్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం మండల ఫొటోగ్రాఫర్ల సంఘం సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చిలువేరి శ్రీకాంత్, కార్యదర్శిగా మచ్చ శేఖర్, డైరెక్టర్‌గా అందె గోవర్ధన్, సలహాదారులుగా కట్టెకోల సతీశ్, జక్కని గంగప్రసాద్ ఎన్నికయ్యారు.

రాయికల్, ఆగస్టు 4: రాయికల్‌లో సంఘమిత్ర(శివాజీ) యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పటేల్ శివారెడ్డి, ఉపాధ్యక్షుడిగా జిల్లాల సూర్యంరెడ్డి, కోశాధికారిగా పాలడుగు విజయకేతన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కన్నెవేని వేణుగోపాల్ రెడ్డి, పాతూరి శివరామకృష్ణారెడ్డి, బోడుగం తిరుపతి రెడ్డి, ఎద్దండి శివారెడ్డి, జిల్లాల సతీశ్ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే, ఆర్యవైశ్య సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలిగా జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శిగా సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారిగా అయిత మాధవిని ఎన్నుకున్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరగాయల రవికుమార్, ప్రధాన కార్యదర్శి గరిపెల్లి శ్రీనివాస్, కోశాధికారి పల్లెర్ల పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అల్లీపూర్‌లో మున్నూరు కాపు రైతు సేవా సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అత్తినేని శంకర్, ఉపాధ్యక్షుడిగా అత్తినేని మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా భూమయ్య, కోశాధికారిగా రాజేందర్, సహాయ కార్యదర్శిగా రాజన్నతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్, ఆగస్టు 4: కొత్తదాంరాజ్‌పల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పాతదాంరాజ్‌పల్లికి చెందిన మారంపల్లి శ్రీనివాస్ గతంలో మృతి చెందాడు. కాగా, స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పదో తరగతి మిత్రులు ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ. 30 వేల నగదు అందజేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు రాజేందర్‌రెడ్డి, హరీశ్, స్వామి, జగదీశ్, రాజు, నూతిపల్లి భీమ్‌రాజ్, సుధాకర్, కృష్ణవేణు, అజయ్, శంకర్, గంగాధర్, రాజం, తదితరులున్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

జగిత్యాల, ఆగస్టు 4: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు దొనికెని కృష్ణ, మంద భీంరెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డాక్టర్ బీఎం వినోద్‌కుమార్ అసెంబ్లీ ఆవరణలో సీనియర్ ఐఏఎస్ అధికారి శేషాద్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17లోగా హైదరాబాద్‌లోని ప్రజా భవన్ ఆవరణలో తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా అజయ్

అజయ్

వెల్గటూర్, ఆగస్టు 4: వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా నైనాల అజయ్, కోశాధికారిగా తరల్ల శివ, సభ్యులుగా పాదం సురేశ్, కాశ నరేశ్, పిట్టల పోచయ్య, గుర్రం మధుకర్, కుర్మాచలం శ్రీధర్, కాశ హనుమాండ్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు అన్నమనేని గజేందర్‌రావు, కుమ్మరి వెంకటేశ్, నాయకులు సప్ప రాజు, పూదరి రమేశ్, మాచెర్ల రాజేందర్, పూదరి రాజేందర్, బోగే రాజయ్య, సత్యనారాయణరావు, పిట్టల నాని, ఎట్టం నర్సయ్య, సతీశ్, తరల్ల తిరుపతి, తిరుపతి, సతీశ్, గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ఆగస్టు 4: ధర్మపురిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలి

జగిత్యాల, ఆగస్టు 4: దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీబీ మహర్షి సూచించారు. పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర స్థాయి జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వీబీ మహర్షి మాట్లాడుతూ, పిల్లలు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడలపై మక్కువ చూపాలని సూచించారు. కార్యక్రమంలో కొమురయ్య, అంజయ్య, రాందాస్, కార్తీక్, అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సాహితీ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేశ్‌యాదవ్

మల్లాపూర్, ఆగస్టు 4: తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేగుంట గ్రామానికి చెందిన గణవేని మల్లేశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ వ్యవస్థాపక చైర్మన్ రాజ్‌కుమార్ నియామక పత్రం అందజేశారు.

కోనోకార్పస్ మొక్కలు తొలగింపు

కోరుట్ల, ఆగస్టు 4: శ్వాస కోశ వ్యాధులకు కారణమవుతున్నాయన్న కారణంగా కోరుట్ల పట్టణ పరిధిలో నాటిన కోనోకార్పస్ జాతి మొక్కల తొలగింపు ప్రక్రియ షురూ అయింది. ముందుగా జాతీయ రహదారి వెంబడి డివైడర్ మధ్యలో నాటిన మొక్కలను ఎక్స్‌కవేటర్ సాయంతో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఆదివారం తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. త్వరలోనే వాటి స్థానంలో ఆక్సిజన్ అందించే మిర్చి మేర్, ఆశోక మొక్కలను తీసుకువచ్చి నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పురపాలిక పరిధిలోని ప్రధాన రహదారులు, ఇతర ప్రాంతాల్లో ఈ మొక్కలను గతంలో నాటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఏపుగా పెరగడంతో పాటు అందంగా మొక్కలు కనిపిస్తున్నాయి.

శాస్త్రీయ విజ్ఞానంతోనే సమాజంలో మార్పు

మేడిపల్లి, ఆగస్టు 4: శాస్త్రీయ విజ్ఞానంతోనే సమాజంలో మార్పు వస్తుందని మానస వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబశివరావు, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్ పేర్కొన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లోని పద్మశాలీ సేవా సంఘ భవనంలో ఆదివారం శాస్త్రీయ వికాస చైతన్య వేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ వికాస కుటుంబాల కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో స్వేచ్ఛ ఆలోచన మాసపత్రిక సంపాదకుడు హనుమంతరావు, మానస వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ భాస్కర్, ఏవీ మూర్తి, ప్రజా చైతన్య వేదిక సభ్యులు పిట్టల నారాయణ, ఎర్రండి సునీల్‌కుమార్, చిట్యాల అన్వేష్, బొల్లారం బాబు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

పెగడపల్లి, ఆగస్టు 4: పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో మంత్రి నాగరాజుకు చెందిన ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం కాగా, ఆదివారం మండల బీజేపీ నాయకులు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గంగుల కొమురెల్లి, మాజీ ఎంపీటీసీ చింతకింది అనసూర్య, నాయకులు కొత్తూరి బాబు, చింతకింది కిశోర్, అంజన్న, సాగర్, నిఖిల్‌రెడ్డి, శివకుమార్, రమణ, నిఖిల్‌గౌడ్ తదితరులున్నారు.

ఉపాధి కూలీల సమస్యలను పట్టించుకోని సర్కార్

మల్లాపూర్, ఆగస్టు 4: గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సమస్యలను కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదని మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడపుల నాగరాజ్ పేర్కొన్నారు. మొగిలిపేట గ్రామంలో ఆదివారం ఆయన ఉపాధిహామీ కూలీలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు త్వరగా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గంగారెడ్డి, పాండునాయక్, కాశన్న పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం

రాయికల్, ఆగస్టు 4: ఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘం, రాయికల్ కేశవ నగర్ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌ను కట్టుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

పెగడపల్లి, ఆగస్టు 4: మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారి సునీత స్నేహితుల దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

కోరుట్ల, ఆ